# 3.12.2018 నుండి నిరవధిక సమ్మె జయప్రదం చేయండి

ప్రియమైన కామ్రేడ్స్

వేతన సవరణ, పెన్షన్ సవరణ, బేసిక్ పే పై పెన్షన్ కంట్రిబ్యూషన్ , బి ఎస్ ఎన్ ఎల్ కు 4 జి స్పెక్ట్రమ్ , రెండవ పీఆర్సీ లో వదిలివేయబడిన సమస్యల పరిష్కారం –ఈ ఐదు డిమాండ్స్ కోసం 3.12.2018 నుండి నిరవధిక సమ్మెకి ఏయూఏబి (అల్ యూనియన్స్ & అసోసియేషన్స్ ఆఫ్ బిఎస్ఎన్ఎల్) 15.11.2018న డి ఓ టి సెక్రెటరీకి, బిఎస్ఎన్ఎల్ సిఎండి కి నోటీసునిచ్చింది. 20.11.2012న ఢిల్లీ లో జరిగిన కేంద్ర ఏయు ఏబి సమావేశం సమ్మె జయప్రదం అయ్యేందుకు చేయాల్సిన కార్యక్రమాలను నిర్ణయించింది. ఈ కార్యక్రమాలను మన సర్కిల్ లో ఏ విధముగా అమలు చేయాలో చర్చించేందుకు 24.11.2018న సర్కిల్ ఏయుఏబి సమావేశమయింది. కా. ఏ.నాగేంద్రబాబు (ఏసీఎస్ ఎన్ఎఫ్ టిఈ) అధ్యక్షత వహించారు. క.పి.అశోకబాబు (కన్వీనర్ ఏయూఏబి ఏపీ సర్కిల్ & సిఎస్ బిఎస్ఎన్ఎల్ ఈయు) , కా. జె.ఉమామహేశ్వర రావు (సిఎస్ ఎస్ఎన్ఈ ఏ) , కా. ఏ.కోటేశ్వర రావు(సిఎస్ ఏఐబీఎస్ఎన్ఎల్ఈఏ) , కా. డి.వేణుగోపాలరావు (సిఎస్ ఏఐజిఈటిఓఏ) , కా. పి.కోటేశ్వర రావు(సిఎస్ బిఎస్ఎన్ఎల్ ఏటిఎం) , కా. ఎల్.రమేష్ బాబు(ఏసీఎస్ బిఎస్ఎన్ఎల్ ఈయు) , కా. ఎన్.రామారావు(డిఎస్ బిఎస్ఎన్ ఎల్ఈయు , విజయవాడ), కా.వి.ఎస్.ఆర్.శర్మ( జిల్లా అధ్యక్షులు ఎన్ఎఫ్ టిఈ) ,కా. వి.రవికుమార్ రెడ్డి(ఏసీఎస్, ఎస్ ఎన్ఈఏ), కా. ఎస్.ఎస్.టి.సాయి(సర్కిల్ ట్రెజరర్ , ఎస్ఎన్ఈఏ) , కా.జె.ఎస్.అన్వర్ బాషా(డిఎస్ ఎస్ఎన్ఈఏ), కా. జి.పార్థసారథి(సర్కిల్ ఆఫీస్ సెక్రెటరీ , ఎస్ఎన్ఎల్ ఈఏ) , కా.బిహెచ్ శివరాం కుమార్ డిఎస్ ఏఐ బిఎస్ఎన్ఎల్ ఈ ఏ , కా. కె.శ్రీనివాసరావు (సర్కిల్ అధ్యక్షులు , ఏఐ జిఈటిఓఏ) పాల్గొన్నారు. ఈ సమావేశం ఈ క్రింది నిర్ణయాలు చేసింది:

1) **విజయవాడ లో 29.11.2018 మధ్యాహ్నం 2.30 కు బిఎస్ఎస్ఎల్ భవన్ ఆవరణలో భారీ స్థాయిలో బహిరంగ సభ:** ఈ సభలో బిఎస్ఎన్ఎల్ఈయు ఏజిఎస్ కా.ఎస్. చెల్లప్ప , ఎన్ఎఫ్ టిఈ డిజిఎస్ కా.కె.ఎస్.శేషాద్రి, ఎస్ ఎన్ ఈ ఏ సర్కిల్ ట్రెజరర్ కా. ఎస్.ఎస్.టి. సాయి(ఎస్ఎన్ఈఏ అఖిలభారత మహాసభ లుధియానాలో 28.11.2018 నుండి 30.11.2018 వరకు జరుగుతున్నందున ఆల్ ఇండియా నాయకులు, సర్కిల్ సెక్రెటరీ అందరూ ఈ మహాసభకు వెళుతున్నందున ఈ ఏర్పాటు జరిగింది) , ఏఐబీఎస్ఎన్ఎల్ఈఏ ఎజిఎస్ కా.బి.శ్రీనివాసులు రెడ్డి , ఏఐజీఈటిఓఏ అల్ ఇండియా అధ్యక్షులు

కా.బి.లక్ష్మణ్, బిఎస్ఎన్ఎల్ ఏటిఎమ్ ఎజిఎస్ కా. ఎస్.ఏం.ఆలీ ప్రసంగిస్తారు. సర్కిల్ ఏయూఎబి ఛైర్మన్ కా. సిహెచ్.చంద్రశేఖర రావు(సిఎస్ , ఎన్ఎఫ్ టిఈ) , కన్వీనర్ కా. పి.అశోకబాబు (సిఎస్, బిఎస్ఎన్ఎల్ ఈయు), ఏయూఎబి యూనియన్ల , అసోసియేషన్ల సర్కిల్ సెక్రెటరీలు కా.జె.ఎస్.అన్వర్ బాషా ఎస్ఎన్ఈఏ సర్కిల్ సెక్రెటరీ తరఫున) , కా. ఏ. కోటేశ్వరరావు (ఏఐబీఎస్ఎన్ఎల్ఈఏ), కా. డి. వేణుగోపాలరావు(ఏఐజీఈటిఓఏ), కా. పి.కోటేశ్వర రావు(బిఎస్ఎన్ఎల్ ఎటిఎం) ప్రసంగిస్తారు. ఈ సభకు కృష్ణా, గుంటూరు , పశ్చిమ గోదావరి మరియు ప్రకాశం జిల్లాలనుండి పెద్ద ఎత్తున ఉద్యోగులను సమీకరించాలి.

2) <u>సమ్మె పోస్టర్లు</u> అన్ని జిల్లాలలో జిల్లా ఏయూఎబి తరఫున ప్రచురించి విస్తృత ప్రచారం చేయాలి. నమూనా పోస్టరు వెబ్ సైట్ /వాట్సప్ లో అప్లోడ్ చేయబడుతుంది.

3) **<u>30.11.2018న రౌండ్ టేబుల్ సమావేశాల నిర్వహణ</u>** : ఇన్సూరెన్సు , బ్యాంకులు , పోస్టల్ , కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల నాయకులను మరియు సిఐటియు , ఏఐటియుసి, ఐఎన్ టియుసి, తదితర కేంద్ర కార్మిక సంఘాల నాయకులను ఆహ్వానించి రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు నిర్వహించి వారికి మన డిమాండ్సును మనము ఎందుకు పోరాడుతున్నాము వివరించి మన పోరాటానికి మద్దతు కోరాలి. 30.11.2018న సర్కిల్ మరియు అన్ని జిల్లాలలో ఈ కార్యక్రమం నిర్వహించాలి.

4) **<u>1.12.2018 నుండి వీధి సమావేశాలు</u>** నిర్వహించి బిఎస్ఎన్ఎల్ పై ప్రభుత్వ దాడిని వివరించి బి ఎస్ ఎన్ ఎల్ ను కాపాడుకోవాల్సిన అవసరాన్ని వివరించి , కర పత్రాలు ఇచ్చి ప్రజల మద్దతు కోరాలి. ఈ కరపత్రాలను జిల్లా ఏయుఏబి లు పెద్ద ఎత్తున ప్రచురించాలి. ఈ కరపత్రం నమూనా ను సర్కిల్ ఏ యు ఏ బి తయారు చేసి జిల్లాలకు వెబ్ సైట్/వాట్సప్ ల ద్వారా తెలియజేస్తుంది. సమ్మె రోజుల్లో నాన్ - ఎగ్జిక్యూటివ్ , ఎగ్జిక్యూటివ్ అందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం లో పాల్గొనాలి. అన్ని స్టేషన్సు లో ఈ కార్యక్రమం ఆమలు చేయాలి. వీధి సమావేశాలేగాక ఆఫీసులు , విద్యాలయాలు, మార్నింగ్ వాకర్స్ ,ఈవినింగ్ వాకర్స్, ఇంకా ఎక్కడ ఎక్కువ మంది వుంటే అక్కడికి వెళ్ళి మనము ప్రచారం చేయాలి. మన పోరాటానికి మంచి ఫలితం రావాలంటే మనము ప్రజల వద్దకు పెద్ద ఎత్తున వెళుతున్నామని ప్రభుత్వము గుర్తించేలా చేయాలి.

5) **అన్ని జిల్లాలలో ఏయూఎబి యూనియన్లు/అసోసియేషన్లు వెంటనే సమావేశమై ఈ నిర్ణయాల అమలుపై చర్చించి సమైక్యముగాపని చేయాలి** : ఉద్యోగుల్లో విస్తృత ప్రచారం చేయాలి. ప్రతి ఒక్కరికీ సమ్మె సందేశం చేరాలి. నాన్-ఎగ్జిక్యూటివ్ లు, ఎగ్జిక్యూటివ్ లు ప్రతి ఒక్కరూ ఈ నిరవధిక సమ్మెలో పాల్గొనేలా చూడాలి. దీనితోపాటు పైన తెలియజేసిన విధముగా ప్రజల వద్దకు వెళ్ళాలి.

6) **ఏయూఎబి ఛైర్మన్/కన్వీనర్** 3.11.2018న ఢిల్లీ లో జరిగిన సమావేశం లో ఆల్ ఇండియా ఏయూ ఎబి కి ఛైర్మన్ గా ఎన్ ఎఫ్ టి ఈ జనరల్ సెక్రెటరీ కాం. చందేశ్వర్ సింగ్ ను కన్వినర్ గా కా. పి.అభిమన్యు (జిఎస్ బి ఎస్ఎన్ఎల్ఈయు)ను ఎన్నుకున్నది. పోరాట కార్యక్రమాల నోటీసులపై ఏయూఎబి లో వున్న అన్ని యూనియన్ల/అసోసియేషన్ల సెక్రెటరీలు సంతకాలు చేయాలి. ఏ యు ఏ బి తరఫున ప్రభుత్వానికి , మేనేజిమెంటుకు ఇచ్చే లెటర్లు , స్టేట్మెంట్లు తదితరాలపై ఛైర్మన్ , కన్వీనర్లు సంతకాలు చేయాలి. ఏ పి సర్కిల్ ఏ యు ఏ బి ఛైర్మన్ గా కా. సిహెచ్. చంద్రశేఖర రావు (సిఎస్ ఎన్ఎఫ్ టిఈ) , కన్వీనర్ గా కా. పి.అశోకబాబు (సిఎస్ బిఎస్ఎన్ఎల్ఈయు) లను సర్కిల్ ఏయు ఏ బి సమావేశం నిర్ణయించింది. ఇదే పద్ధతిని అన్ని జిల్లాలలో ఎన్ఎఫ్ టిఈ డిఎస్ ఛైర్మన్ గా , బిఎస్ఎన్ఎల్ ఈయు డిఎస్ కన్వీనర్ గా జిల్లా ఏయూ ఎబి లు ఏర్పడాలి.

*అభినందనలతో*

## ఆల్ యూనియన్స్ అండ్ అసోసియేషన్స్ ఆఫ్ బిఎస్ఎన్ఎల్

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్